# అవోపా కర్నూలు వారి విద్యానిధి ద్వారా రూ.9 లక్షల ఆర్థికసాయం



**కర్నూలు విద్య, జూలై 31, ప్రభాతవార్త:** అవోపా కర్నూలు వారి ఆధ్వర్యంలో అవోపా సేవాధల్ నందు నిర్వహించి 22వ ఆర్తిక సహకార పంపిణి అర్హులైన విద్యార్థులకు పంపిణి చేయడం జరిగింది. పొలిమేర వేణుగోపాల్, కామాక్షమ్మ చారిటబుల్ ట్రస్ట్ వారిచే అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన అర్యవైశ్య అణిముత్యాలకు ప్రతిభా పురస్కార్, గోల్డ్‌మెడల్, మెమోంటో శాలువాలతో సత్కరించడం జరిగిందన్నారు. ఈప్రతిష్టాత్మకమైన కార్యక్రమానికి మాజీ మంత్రి టీజీ వెంకటేష్, ముఖ్య అతిథిగా టీజీ భరత్ విశిష్ట అతిథిగా విచ్చేసి వారి అమూల్యమైన సందేశాన్ని ఇచా ్చరు. కార్యక్రమానికి హాజరయిన అక్షయ విద్యానిధి దాతలు, ఇతర దాతలచే చెక్కులు పంపిణి చేశారు. ఈకార్యక్రమానికి టీజి శివరాజ్, నగరూరు శమంతకమణి, అవోపా విద్యానిధి చైర్మన్ కెవి ప్రసాద్, కన్వీనర్ నాగేశ్వర్‌రావు, అధ్యక్షులు ఎంవి సురేష్, సె క్రెటరీ కెవి మురళీకృష్ణ, కోశాధికారి ఎం పురుశోత్తమ్, బి జవహార్ బాబు, యుగంధర్‌శెట్టి, రత్నప్రసాద్, శేషయ్యశెట్టి, లక్ష్మీనారాయణ, శ్రీదర్, ప్రవీణ్ నాగరాజు, రమణయ్య తదితర సభ్యులు పాల్గొన్నారు.

# రాజకీయ క్రీనీడలో.. సూపర్డెంట్ పోస్ట్..!

- : ఎంపికలో నాయకుల ప్రాబల్యం
- : ఇంచార్జి సూపరింటెండెంట్‌గా డా.వెంకటరంగారెడ్డి
- : తాజా ప్రభుత్వ నిర్ణయంపై విమర్శలు

**కర్నూలు సర్వజన వైద్యశాల రాజకీయ చక్రబంధంలో ఇరుక్కుపోయింది. ఇక్కడ ప్రతి పని రాజకీయ నాయకుల కనుసన్నల్లోనే నడుస్తుందన్న విమర్శలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. అందుకు నిదర్శనంగా తాజాగా సూపర్డెంట్ నియామకం నిలిచింది. కర్నూలు పెద్ద ఆస్పత్రి సూపరింటెండెంట్‌గా ఉన్న డా.నరేంద్ర నాథ్ రెడ్డి రిటైర్ అయ్యారు. ఆ స్థానంలో మరొకరిని నియమించే విషయంలో పోటీ నెలకొంది.**



**కర్నూలు, జూలై 31, ప్రభాతవార్త :** ఆసుపత్రిలోని నలుగురు సీనియర్లు ఆ పోస్ట్ కోసం పోటీపడుతున్నారు. ఎవరికివారు తమకున్న ప్రాబల్యాన్ని ఉపయోగించారన్న చర్చ జరుగుతుంది. అయితే సీనియార్టీ విషయంలో కర్నూలు సర్వజన వైద్యశాలలోనే కాక.. రాష్ట్రంలోని సీనియర్ వైద్యులైన డాక్టర్ పి చంద్రశేఖర్. ఆయనకు ఆ పదవి ఇవ్వడం అనేది సమంజసమన్న చర్చ జరుగుతుంది. అయితే ఆయనను ఎవరు పరిగణలోకి తీసుకోలేదు. అందుకు కారణం రాజకీయ నాయకులు. ఆయన గత ప్రభుత్వ పాలనలో కర్నూలు సర్వజన వైద్యశాలలో చాలా కీలకంగా పనిచేశారు. ఆ సమయంలో అప్పటి ప్రభుత్వ పెద్దలతోనూ... నాయకులతోను.. విధి నిర్వహణలో భాగంగా సన్నిహితంగా మెలిగారు. అదే ఇప్పుడు ఆయన పాలిట శాపంగా మారింది. అప్పుడు ఆయన సన్నిహితంగా మెలిగిన సమయంలో టిడిపి పార్టీ అధికారంలో ఉంది. ఏ పార్టీ అధికారంలో ఉన్నా... అప్పటి అధికారులు, నాయకులు, మంత్రులకు సన్నిహితంగా ఉండక తప్పదు, ఇప్పుడున్న అధికారులు కూడా అదే చేస్తున్నారు, అయితే డాక్టర్ చంద్రశేఖర్ తెలుగుదేశం పార్టీ నాయకులతో సన్నిహితంగా ఉండేవారని, ఇప్పుడు కూడా ఆయనకు ఆ పార్టీతో సంబంధాలు ఉన్నాయని ఆయనపై ముద్రవేశారు. తనకు ఎలాంటి రాజకీయ భేదాలు లేవని... తాను కేవలం వృతి పరంగానే పనిచేస్తుశానని ఆయన ఎంత చెప్పినా... సీనియారిటీ పరంగా ఉన్నత పదవుల విషయంలో ఆయనతో పోటీపడిన ప్రత్యర్థులు ఆయనను టిడిపి వ్యక్తిగానే ముద్రవేశారు. అలా ఆయనను సీనియారిటీని తుంగలో తొక్కి అర్హత లేనివారు ఆయన కన్నా ముందుకు వచ్చేశారు. ప్రస్తుతం సీనియర్ వైద్యులు అయిన డాక్టర్ చంద్రశేఖరకు సూపరింటెండెంట్ పదవి ఇవ్వాల్సి వస్తుందని ఉద్దేశంతో ప్రస్తుతానికి ఆ పదవిని ఇన్చార్జి కింద మార్చారనే వాదన వినిపిస్తోంది. ప్రస్తుతం సూపరింటెండెంట్ పదవి కోసం ఆర్తోపెడిక్ విభాగం సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ రఘునందన్, గైనకాలజీ విభాగం హెచ్ ఓ డి ప్రొఫెసర్ మాణిక్యరావు, గ్యాస్ట్రోఎంటరాలజీ విభాగం హెచ్ఓడి ప్రొఫెసర్ డాక్టర్ వెంకట రంగారెడ్డి, ప్రస్తుతం డిప్యూటీ సూపర్డెంట్‌గా ఉన్న డాక్టర్ సి ప్రభాకర్ రెడ్డి సూపర్డెంట్ పదవికి పోటీలో ఉన్నారు. ఎవరికివారు వారికి తోచిన మార్గంలో ప్రయత్నాలు ప్రారంభించారు. ఈ విధంగా జనరల్ ఆస్పత్రి సూపర్డెంట్ ఎంపిక విషయంలో రాజకీయ ఒత్తిళ్లు బలంగా ఉన్నట్లు వైద్యశాఖ కు చెందిన కొందరు చర్చించుకుంటున్నారు. దీంతో డిఎంఈ కార్యాలయం కూడా ఆయా ఒత్తిళ్ళని దృష్టిలో పెట్టుకొని ప్రస్తుతానికి డాక్టర్ వెంకట రంగారెడ్డికి ఇన్చార్జి బాధితులు అప్పగించారు. డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి రిటైర్డ్ అయ్యేంత వరకు ఇంచార్జిల పాలనను కొనసాగిస్తారా అనే సెటైర్లు ఆస్పత్రిలో విన్పిస్తున్నాయి. ఆపై రెగ్యులర్ బాధ్యతలు ఇస్తారన్న వాదన కూడా కొందరు లేవనెత్తుతున్నారు. ఏది ఏమైనా పెద్ద ఆసుపత్రి సూపరింటెండెంట్ నియామకం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం మరోమారు విమర్శలకు చోటు ఇచ్చింది.

# రా రెత్తిస్తున్న టమోట ..!

- ఘాటు తగ్గని పచ్చి మిర్చి ..
- కిలో టమోట రూ.200కి చేరిన వైనం ..
- నేను సైతం అంటున్న పచ్చిమిర్చి రూ.140
- బెంబేలెత్తుతున్న సామాన్యుడు
- టమోట రూ.250 చేరుతుందంటున్న మార్కెట్ వర్గాలు



**ప్రజలకు అత్యంత నిత్యావసర వస్తువులైన కూరగాయల ధరలు భగ్గుమంటున్నాయి. ముఖ్యంగా గత రెండు నెలలుగా టమోట ధర ప్రజలను రా రెత్తిస్తోంది. మర్కెట్లో వినియోగదారుడు టమోటాల వైపు చూడాలంటేనే భయపడి పోయో పరిస్తితి నెలకొంది. గత నెల రోజుల క్రితం కిలో రూ.100, 130 పలికిన టమోట ధర ఒక్కసారిగా రూ.200వరకు చేరడం వినియోగదారుడికి తీవ్ర అందోళన కలిగిస్తోంది. గ్రేడ్-1 టమోట ధర రూ.200పైమాటే వుండగా, గ్రేడ్-2,3 టమోటాలు రూ.150, 160 ధర పలుకుతున్నాయి. ఇంత వెచ్చించి టమోటాలను కొనుగోలు చేసినా నాణ్యత లేనివిగా వుంటున్నాయని వినియోగదారులు వాపోతున్నారు. మరోవైపు టమోటాతో పాటు వంటింట్లో ప్రధానంగా వినియోగించే పచ్చి మిర్చి నేను సైతం అంటూ వినియోగదారులను భయాందోళనకు గురిచేస్తోంది.**

• వివరాలు 2లో

**కొలిమిగుండ్ల, జులై 31, ప్రభతవార్త**

నిన్నమొన్నటి వరకు కొంతమేర అదుపులో వున్న పచ్చిమిర్చి గత కొద్ది రోజులుగా ఆకాశ్నానంటుతోంది. కిలో రూ.130కి పైగా చేరగం సామాన్య మధ్యతరగతి ప్రజలకు అందోళన కలిగిస్తోంది. సామాన్య, మధ్య తరగతి ప్రజలు మొదలుకొని, అన్నివర్గాల ప్రజలు వినియోగించే కూరగాయల్లో టమోట, పచ్చిమిర్చినే అత్యంత ప్రధాన మైనది. గతకొంత కాలంగా నెలకొన్న వర్షాభావ పరిస్థితులు, దిగుబడి తగ్గడం కూరగాయల ధరలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి.

# వాతావరణలో దుష్ప్రభావాలు తగ్గించాలి

– జిల్లా కలెక్టర్ డా.జి.సృజన



**కర్నూలు, జూలై 31, ప్రభాతవార్త :** వాతావరణ మార్పు వల్ల జరిగే దుష్ప్రభావాలను తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పరిషత్ మీటింగ్ హాల్ లో నిర్వహించిన స్పందన కార్యక్రమం అనంతరం వాతావరణ మార్పు వల్ల మానవ ఆరోగ్యం ప్రభావంపై కలిగే ప్రభావానికి సంబంధించిన జాతీయ కార్యక్రమం జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ మార్పు వల్ల మానవ ఆరోగ్యం ప్రభావితం అయి అనేక వ్యాధులు ప్రబలుతున్నాయని, దీంతో పాటు కరువు, వరదలు లాంటి ప్రకృతి విపత్తులతో పాటు ఓజోన్, వాయు కాలుష్యం, రేడియేషన్ వంటి దుష్ప్రభావాలు ఉంటున్నాయని యునైటెడ్ నేషన్స్ రిపోర్ట్ ఇచ్చిందన్నారు.. వీటి నివారణ కోసం వాతావరణ మార్పు వల్ల మానవ ఆరోగ్యం ప్రభావం పై కలిగే ప్రభావానికి సంబంధించిన జాతీయ కార్యక్రమాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయన్నారు..ఈ కార్యక్రమం అమలుకు జిల్లాలో జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.. కమిటీలో వైద్య ఆరోగ్య శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ,వ్యవసాయ సహకా ర శాఖ, పశుసంవర్ధక శాఖ, వాతావరణ శాఖ, విద్యాశాఖ తదితర శాఖల అధికారులు సభ్యులుగా ఉంటారన్నారు.. వాతావరణం వల్ల మానవ ఆరోగ్యం కలిగే దుష్ప్రభావాలు, వ్యాధులు, ప్రకృతి విపత్తుల పట్ల ప్రజలను చైతన్య వంతులను చేయడం, వైద్య సేవలు అందించడం, వాతావరణ మార్పులు వల్ల జరిగే దుష్ప్రభావాలను తగ్గించే విధంగా ఆయా శాఖలు జిల్లా స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు ప్రణాళిక ను రూపొందించి కచ్చితంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. ఇందుకు సంబంధించిన పోస్టర్ ను కలెక్టర్, జెసి ఆవిష్కరించారు..ఈ కార్యక్రమంలో రామ గిడ్డయ్య, ప్రోగ్రామ్ ఆఫీసర్ హేమలత పాల్గొన్నారు..

# చట్టపరంగా న్యాయం చేస్తాం

– జిల్లా ఎస్పీ జి. కృష్ణ కాంత్



**కర్నూలు, జూలై 31, ప్రభాతవార్త :** స్పందన కార్యక్రమానికి 75 ఫిర్యాదులు. స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన ... జిల్లా ఎస్పీ.జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ జి. కృష్ణ కాంత్ సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి కార్యక్రమంకు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్పందన కార్యక్రమానికి ఈరోజు మొత్తం75 ఫిర్యాదులు వచ్చాయి.

# ఆంధ్రాకు చేరిన.. తుంగభద్ర నీరు..!

– హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు



**హాలహర్వి, జూలై 31,ప్రభాతవార్త** తుంగభద్ర డ్యాం నుంచి ఎల్ఎల్‌సి కాలువకు విడుదల చేసిన నీరు సోమవారం ఆంధ్రా సరిహద్దు చింతకుంట 158వ కి.మీకు చేరుకున్నాయి. తుంగభద్ర డ్యాం అధికారులు గత నెల 28న ఎల్ఎల్‌సి కాలువకు నీరు విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా టిబి డ్యాం బోర్డు సెక్రటరీ నాగమోహన్ మాట్లాడుతూ డ్యాంలో ప్రస్తుతం 76.19టిఎంసిల నీరు చేరిందన్నారు. ఆంధ్రా నీటి వాటా కింద ఎల్ఎల్‌సి కాలువకు 800 క్యుసెక్కుల నీరు విడుదల చేయడం జరిగిందన్నారు. ఎగువ ప్రాంతం శివమొగ్గ,భద్రావతిలో భారీ వర్షాలు కురవడంతో తుంగభద్ర జలాశయానికి వరదనీరు వచ్చాయని ఆయన తెలిపారు. ప్రస్తుతం వర్షాలు తగ్గడంతో జలాశయానికి నీటి ప్రవాహం తగ్గిందని ఆయన తెలిపారు. ప్రస్తుతం టిబి డ్యాంకు 46.669క్యుసెక్కుల ఇన్‌ఫ్లో నీరు చేరుతుందని తెలిపారు. ఎల్ఎల్‌సి, హెచ్ఎల్‌సి కాలువలకు కలిసి 2099క్యుసెక్కుల నీరు విడుదల చేసినట్లు ఆయన తెలిపారు. నీరు జలచౌర్యం కాకుండ కాలువపై బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ఆయకట్టు భూములకు మాత్రమే సాగునీరందిస్తామని తెలిపారు. నాన్‌ఆయకట్టు రైతులు అక్రమ జలచౌర్యానికి పాల్పడితే చర్యలు తీసుకుంటామని తెలిపారు. కాలువకు నీరు రావడంతో బాపురం గ్రామప్రజలు హర్షం వ్యక్తం చేశారు. గంగ పూజ చేసి మొక్కుబడులు తీర్చుకున్నారు.



# సేవా కార్యక్రమాల్లో చేయడంలో టీజీ సంస్థలు ముందుటాయి



**కర్నూలు న్యూసిటి, జూలై 31, ప్రభాతవార్త:** ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలో చేయడంలో టీజీవి సంస్థలు ఎప్పుడు ముందుంటాయని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టీజీవి సంస్థల చైర్మన్ టీజి భరత్ అన్నారు. శ్రీశైలంలో నూతనంగా నిర్మించిన మల్లిఖార్జున అన్నసత్ర సంఘం టిజి లక్ష్మీ వెంకటేష్ భవన్ నిర్వాహకులు కర్నూలు నగరంలోని మౌర్యఇన్‌లో టిజి భరత్ కార్యాలయంలో ఆయన్ను కలిశారు. మల్లిఖార్జున అన్నసత్ర సంఘానికి టిజివి సంస్థల తరుపున రూ. కోటి రూపాయలు ఇదివరకే విరాళమిచ్చారన్నారు. ఈనేపథ్యంలో అన్నసత్ర సంఘం తరుపున గౌరవప్రదంగా టిజి భరత్‌ను కలిశారు. టిజి భరత్‌ను శాలువలతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. అడగకుండానే అన్నదాన సత్రానికి భారీ విరాళం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర ్భంగా టిజి భరత్ మాట్లాడుతూ ప్రజా సేవకు టిజివి సంస్థల సహకారం ఎప్పటికి ఉంటుందన్నారు. విద్య, వైద్యం, క్రీడలతో పాటు ఇతర కార్యక్రమాలకు తాము సహకరిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో అన్నసత్ర సంఘం అధ్యక్షులు శ్యాం సుందర్, సెక్రెటరీ శ్రీరాములు, ట్రెజరర్ సాయికుమార్, అర్యవైశ్య నాయకులు రాజగోపాల్, ఇల్లూరు లక్ష్మయ్య, కార్యవర్గ సభ్యులు రామకృష్ణ, చిదంబరం, సురేష్, రవి, అంజనేయులు, రమేష్, చంద్ర, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీమఠం హుండీ ఆదాయం రూ.3.76 కోట్లు

**మంత్రాలయం,జూలై 31,ప్రభాతవార్త:** దక్షిణ భారతదేశంలో రెండవ తిరుపతిగా పేరుగాంచిన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో జూలై నెలకు గాను రూ.3,76,67,469 హుండీ ఆదాయం వచ్చినట్లు శ్రీమఠం మేనేజర్ ఎస్‌కె శ్రీనివాసరావు సోమవారం విలేకరులకు తెలిపారు.34 రోజులకు గాను ఈ హుండీ ఆదాయం వచ్చినట్లు చెప్పారు.ఇందులో బంగారం 99 గ్రాములు,వెండి 940 గ్రాములు భక్తులు సమరి ్పంచినట్లు వెల్లడించారు.ఈ హుండీ ఆదాయాన్ని శ్రీమఠం బ్యాంకు ఖాతాలో జమ చేసినట్లు పేర్కొన్నారు.



# నాణ్యతతో పరిష్కరించండి

– జిల్లా కలెక్టర్ డా. జి. సృజన

**కర్నూలు, జూలై 31, ప్రభాతవార్త :** స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ప్రతి అర్జీని అర్జీదారుడు సంతృప్తి చెందే స్థాయిలో నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. జి. సృజన సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమంలో ప్రజల నుండి వినతులను జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య స్వీకరించారు, కార్యక్రమంలో డిఆర్ఓ నాగేశ్వరరావు, జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ లను నాణ్యతతో గడువులోగా పరిష్కరించాలన్నారు. రీ ఓపెన్ అయిన వాటికి సరైన రీతిలో ఎండార్స్మెంట్లు ఇచ్చి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రీవెన్స్‌లను సకాలంలో పరిష్కరించే అంశం పై దృష్టి సారించి గ్రీవెన్స్ లను పెండింగ్ లో లేకుండా పరిష్కరించాలని అన్నారు.

# ఫిర్యాదులకు చట్టపరిధిలో న్యాయం చేస్తాం

– పోలీస్ స్పందనకు 125 ఫిర్యాదులు




**నంద్యాల క్రైం, జూలై 31, ప్రభాతవార్త:** జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవరం జరిగిన పోలీస్ స్పందన కార్యక్రమంలో ఫిర్యాదుదారులకు చట్టపరిధిలో న్యాయం చేస్తామని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి పేర్కొన్నారు. స్పందనకు 125 ఫిర్యాదులు అందాయని చెప్పారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు జిల్లా ఎస్పీకి తమ ఆర్జీలను విన్నవించుకున్నారు. స్పందన ఫిర్యాదులను మళ్లీ పునరావృతం కాకుండా చూడాలని ఎస్పీ అదేశించారు. ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని హెచ్చరించారు. సివిల్ తగాదాలు, కుటుంబ కలహాలు, అన్నదమ్ముల అస్తివంపకాలు, మనస్పర్థలు, ఉద్యోగం ఇప్పిస్తానని మోసాలు మొదలగు ఫిర్యాదులు అందాయని చెప్పారు. ఫిర్యాదుల్లో కొన్ని...నంద్యాల పట్టణంలోని వెంకటచలం కాలనీలోని షెక్ సమ్మద్ భార్య షాహిన ఇంటికి రూ.5 లక్షలు ఇచ్చి 6 నెలల్లో ఖాలీ చేయనున్నట్లు అగ్రిమెంటు చేయించుకున్నారు. మరలా వారి అవసరాల నిమిత్తం ఒక లక్ష రూపాయలు అప్పుగా ఇచ్చాను ఇప్పుడు ఆరు నెలలు దాటినా ఇళ్ల ఖాలీచేయకుండా నేను వడ్డీకి ఇచ్చిన లక్షరూపాయలు ఇవ్వకుండా ఉన్నారని నాకు న్యాయం చేయండి అని వెంకటాచలం కాలనీకి చెందిన షెక్ అహమ్మద్ ఎస్పీకి ఫిర్యాదు చేశారు. పద్మావతీనగర్‌లో తమ తండ్రికి కేటాయించిన ప్లాట్ రిజిస్ట్రేషన్ చేయలేదని బాధితుడు శోభాహోటల్ అధినేత రాఘవేంద్ర సొసైటి మాజీ అధ్యక్షుడు భరత్‌కుమార్‌పై ఎస్పీకి ఫిర్యాదు చేశారు. నంద్యాల జిల్లా చాగలమర్రి మడలం చిన్నబోధనం గ్రామంలో మా పూర్వికుల నుండి మా అనుభవంలో వున్న భూమికి సంబంధించి వై భారతి భర్త ఓబల్‌రెడ్డి మా భూమికి నకిలీ పత్రాలను సృష్టించి ఆంధ్రబ్యాంకులో రెండు లక్షల రూపాయలు తీసుకున్నారని డబ్బులు కట్టమని అడగ్గా మమ్ములను వారు నానా దుర్భాషలాడి మా ఇంటివద్దకు వస్తే చంపుతామని బెదిరిస్తున్నారని న్యాయం చేయాలని చిన్నబోధనం గ్రామానికి చెందిన రామ పుల్లన్న ఎస్పీకి ఫిర్యాదు చేశారు. చాబోలు గ్రామపంచాయితీ ఏరియాలో 50 సెంట్ల భూమిని విక్రయ దస్తావేజు ద్వారా కొనుగోలు చేశారు. నాకు అమ్మిన వ్యక్తి షెక్ అహమ్మద్ నాకు తెలియకుండా నా భూమినిలో 3 సెంట్ల భూమిని షెక్ ఉశేన్‌బికి విక్రయించారని ఎందుకు విక్రయించారని అడగ్గా ఆ అమ్మిన అగ్రిమెంటును రద్దుచేసుకుంటామని చెప్పారు. రీసర్వే జరుగుతున్న సమయంలో మూడుసెంట్లు కొన్నవారు షెక్ ఉశేన్‌బి మరికొంతమంది వ్యక్తులు నా పొలం వద్దకు వచ్చి నన్నుతిట్టి నాపై దాడిచేయడానికి ప్రయత్నించగా అక్కడి నుండి పారిపోయానని తెలిపారు. నాకు న్యాయంచేయండని షెక్ బయలన్ బాష ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ జి వెంకటరాముడు స్పెషల్ బ్రాంచి డిఎస్పీ జెవి సంతోష్, తాలూక అర్బన్ పిఎస్ ఇన్‌స్పెక్టర్ దస్తగిరిబాబు, ఎస్బీ ఎస్ఐ సూర్యమౌలి తదితరులు పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో జియారత్ వేడుకలు

**చాగలమర్రి, జూలై31, ప్రభాతవార్త:** చాగలమర్రిలోని చిన్నమకానం వీధిలో వెలసిన లాలుస్వామి మొహర్రం వేడుకలు ఈనెల 19వ తేది నుండి ప్రారంభమై 29వ తేది శుక్రవారం వరకు పది రోజులపాటు స్వామివారి వివిధ కార్యక్రమాలు కమిటీ సభ్యులు నిర్వహించారు. ఈ వేడుకల కార యక్రమం సోమవారం జియారత్ ఫాతేహాలతో పూర్తయ్యాయి. పీర్లు ఏటికి వెళ్లి వచ్చిన మూడు రోజులకు ఈ కార్యక్రమం సాంప్రదాయంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఫాతేహాలకు స్వామిని ఊరేగించిన ఖతీబులకు, గ్రామంలో ఉన్న రెడ్డిగారికి, గ్రామ పెద్దలకు, ప్రజలను వారి సాంప్రదాయం ప్రకారం కమిటీ సభ్యులు చావిడి వద్దకు ఆహ్వానించారు. ఈ కార్యక్రమం సందర్భంగా చిన్నమకానం వద్ద కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. శాంతియుత వాతావరణంలో పండుగ నిర్వహించేందుకు గట్టి పోలీస్ భద్రతను ఏర్పాటుచేసిన ఎస్ఐ రమణయ్యను కమిటీ వారు ఆహ్వానించారు. అలాగే లాలుస్వామిని ఎత్తుకునే ఖతీబులకు చక్రంబీడీ అధినేత షబ్బీర్ శాలువలువేసి పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మహమ్మద్ సోహేల్, కమిటీ ఉపాధ్యక్షులు చక్రంబీడీ అధినేత ముల్లా షబ్బీర్, సంయుక్త కార్యదర్శి ముల్లా ఇబ్రహీం, కోశాధికారి, మండల ఉపాధ్యక్షులు ముల్లా రఫి, సభ్యులు ముల్లా షఫి, ముల్లా దాదాపీర్, ముల్లా షంషీర్, ముల్లా గయాజుద్దీన్, ముల్లా జిలాని తదితరులు పాల్గొన్నారు.



## రా రెత్తిస్తున్న టమోట ..!

**(మొదటి పేజీ తరువాయి ) :** అకాశాన్నంటుతున్న కూరగాయల ధరలతో సామాన్యులు, మధ్యతరగతి ప్రజలు విలవిలలాడుతున్నారు. ఏవీ కొనుగోలు చేసేలా లేవంటూ అవేదన వ్యక్తం చేస్తున్నారు. నెల రోజుల వ్యవధిలోనే కూరగాయల ధరలు మూడింతలకు పైగా పెరిగాయి. ఇటీవలి కాలంలో కూరగాయల ఉత్పత్తి తగ్గడంతోనే ఈ పరిస్థితి ఏర్పడింద ంటూ వ్యాపార వర్గాలు పెర్కొంటున్నాయి. స్థానికంగా పండే కూరగాయల ధరలతో పాటు, బెంగుళూరు రకాల కూరగాయల ధరలు కూడా విపరీతంగా పెరిగాయి. గత నెల రోజుల క్రితం వున్న ధరలతో పోలిస్తే ఇప్పుడు రెండితలయ్యాయి. అకు కూరలు మొదలు కొని వంకాయ, క్యారెట్ వరకు అన్ని రకాల కూరగాయాల ధరలు విపరీతంగా పెరిగాయి. దీంతో సామాన్య ప్రజలు పచ్చడి అన్నం తినడానికి కూడా వీలుకాని పరిస్థితి నెలకొంది. ఏదిఏమైనా గతంలో ఏన్నడూలేని విధంగా టమోటా ధర ఏకంగా రూ.200కు చేరడం పలువురికి అందోళన కలిగిస్తోంది. మరోవైపు అతి కొద్ది రోజుల్లోనే టమోట ధరలు రూ.250చేరుతాయన్న మార్కెట్ వర్గాల వదంతులతో ప్రజలు మరింత అందోళన చెందుతున్నారు.

## ప్రభుత్వం వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలి

**బనగానపల్లె, జూలై31, ప్రభాతవార్త:** రా ష్ట్ర ప్రభుత్వం వీఆర్ఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వీఆర్ఏల సంఘం నందా ్యల జిల్లా అధ్యక్షులు నగేష్ కోరారు. సోమవారం నగేష్ ఆధ్వర్యంలో మండలంలోని వీఆర్ఏలతో కలిసి సమస్యలను పరిష్కరించాలంటూ స్థానిక కూరగాయల మార్కెట్ నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ చాలీచాలనీ జీతాలతో ఇబ్బందులు పడుతున్నామని, ప్రభుత్వం మెమో నంబర్ 52 550/వివో.1/96.1ను ఆధారంగా ప్రతి గ్రామ వీఆర్ఏకు మూడు సెంట్ల ఇంటి స్థలం కేటాయించాలని, వీర్ఏలకు పే స్కేల్, నామిని అర్హత ఉన్న వీఆర్ఏలకు ప్రమోషన్లు ఇవ్వాలని ఆయన కోరారు. వీఆర్ఏల సమస్యలను పరిష్కరించకపోతే ఆగస్టు 7,8 తేదిల్లో కలెక్టరేట్ల వద్ద రెండు రోజులు నిరసన దీక్షలు చేస్తామని, అలాగే పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. అనంతరం తహసీల్దార్‌కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తలారి బాలుడు, మధు, రవి, మద్దిలేటి, సుబ్బలచ్చమ్మ, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పత్తి పంటలకు ఎర్రతెగులు నివారణ చర్యలు

**దేవనకొండ, జూలై 31, ప్రభాతవార్త**

పత్తిపంటలకు ఎర్రతెగులు నివారణ చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి సురేష్‌బాబు రైతులకు సూచించారు. సోమవారం పత్తిపంటను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో పత్తిపంటను దాదాపు 33వేల ఎకరాల్లో మే, జూన్, జూలై నెలల్లో సాగు చేశారని ప్రస్తుతం మండలంలో వివిధ గ్రామాల్లో అక్కడక్కడ వాతావరణ మార్పుల వలన ఎర్రతెగులు, వడలు, తెగులు వ్యాపించడం జరిగిందన్నారు. ఈ తెగుళ్ల సోకిన రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. మే, జూన్ నెలల్లో వేసిన పంటలకు ఈ ఎర్రతెగులు నుండి పంటను కాపాడుకోవడానికి 19-19-19 లేదా 14-0-35 5గ్రా ఒక లీటరు నీటిని కలుపుకుని మొక్కలు బాగా తడిచేటట్లు పిచికారి చేసుకోవాలన్నారు. క్లోరోతలోనిల్ 75శాతం డబ్ల్యుపి(కవాచి)1గ్రా/లీటరు కలిపి పిచికారి చేయాలని మరలా 5రోజుల తర్వాత ఫార్ములేషన్ 4లేదా 6,5 గ్రా 1లీటరు నీటికి కలుపుకుని పిచికారి చేసుకోవాలన్నారు. అలాగే పచ్చదోమ, తెల్లదోమ వంటి రసం పీల్చే పురుగులను గమనించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ యోగేంద్ర, రైతులు పాల్గొన్నారు.

## పేదలకు ఇంటిస్థలాలు ఇవ్వాలి

**నంద్యాల, జూలై 31, ప్రభాతవార్త:**

నం ద్యాల పట్టణం పద్మావతినగర్ సొసైటీలోని 703, 704 సర్వే నెంబరులోని ప్రభుత్వ భూముల్లో పేదలకు ఇంటిస్థలాలు ఇవ్వాలని సీపీఐ నాయకులు కలెక్టర్‌ను కోరారు. సీపీఐ పట్టణ కార్యదర్శి కె.ప్రసాద్, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి.శ్రీనివాసులు, గోస్పాడు మండల కార్యదర్శి సుబ్బయ్య, సీపీఐ నాయకులు హుస్సేన్‌సా, మాబాషాలు జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సమూన్‌ను సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ 2012లో సీపీఐ ఆధ్వర్యంలో పద్మావతినగర్ సొసైటీలోని 703, 704 సర్వే నంబరులో కేసీ కెనాల్ సమీపంలోని భూములు కబ్జాకు గురవుతున్నాయని పేదలకు ఇళ్లస్థలాలు ఇవ్వాలని జెండాలు పాతి పేదలకు గుడిసెలు వేయించడం జరిగిందన్నారు. కాని ఆర్డీఓ, తహశీలార్దు, ఇరిగేషన్ అధికారులు పేదలకు ఇళ్లు ఇవ్వకుండా అడ్డుకున్నారని ఆరోపించారు. కాని నేడు ఆస్థలాలకు కబ్జాదారులు పట్టాలు మంజూరు చేయించి విక్రయిస్తున్నారని అన్నారు. సొసైటీలో జరుగుతున్న అవకతవకలపై, కబ్జాకు గురైన భూములపై జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ చేపట్టి ఆభూముల్లో పేదలకు పట్టాలు ఇవ్వాలని కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేయడం జరిగిందని వారు తెలిపారు.

## 4న జరిగే జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి

**: జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి వి శ్రీకాంత్‌రెడి**

**ఆలూరు, జూలై 31, ప్రభాతవార్త** నైపుణ్య అభివృద్ధి మరియు శిక్షణ శాఖ ఏపి ప్రభుత్వం వారి ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ, యువకుల కొరకు ఆలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆగస్టు 4వ తేదీన జరిగే జాబ్‌మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి వి శ్రీకాంత్‌రెడి అన్నారు. ఈ సందర్భంగా సోమవారం జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి వి శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ఈ జాబ్ మేళాలలో ప్రముఖ కంపెనీలైన హెటోరో డ్రగ్స్ హీల్ మై ఫ్యామిలీ, గ్రీన్ టెక్, అమర్‌రాజా బ్యాటరీస్, ఎన్‌లైట్ కార్డ్ ఇంజనీరింగ్, టిసిఎల్ కంపెనీ, అరవిందో ఫార్మా, నవభారత్ ఫర్టిలైజర్స్, ఎల్‌అండ్‌టి, పేటిఎం, టాటాప్లే, ఫ్లిప్‌కార్డ్, వైఎస్‌కె ఇన్‌ఫోటెక్ వివిధ కంపెనీలలో ఉద్యోగాల కొరకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందనా న్నరు. ఈ జాబ్‌మేళాకు హాజరయ్యే అభ్యర్థులు పది, ఇంటర్, డిగ్రీ, పిజి, ఐటిఐ, డిప్లమా, ఎంబిఏ, బిటెక్ చదివినవారు అర్హులన్నారు. జాబ్‌మేళాకు హాజరయ్యే వారు 18సం॥ల నుండి 35సం॥లలోపు వారు అర్హులన్నారు. సెలెక్ట్ అయిన వారికి నెలకు రూ.15వేల నుండి రూ.20వేలు వరకు జీతం ఉంటుందన్నారు. కావున ఈ అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియన్ కళాశాల ప్రిన్సిపల్ శంకర్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. మరిన్ని వివరాలకు 9010003132, 9014588552, 9642735717లను సంప్రదించాలన్నారు.

## ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం చూపొద్దు..

**– ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్**

**ఆదోని రూరల్, జూలై 31, ప్రభాతవార్త :** ప్రజా సమస్యలపై అధికారులు నిర్లక్ష్యం చూపకుండ స్పందన అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలని ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ అన్నారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం నందు స్పందనలో పాల్గొని డివిజన్‌లోని ఆయా మండలాల నుంచి వచ్చిన ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్‌లను గ్రామస్థాయిలో పూర్తయ్యే సమస్యలు డివిజన్ స్థాయి వరకు వస్తున్నాయన్నారు. ప్రజా సమస్యల పరిష్కారాలపై నిర్లక్ష్యం చూపొద్దన్నారు. నాణ్యతతో గ్రామస్థాయిలోనే సమస్యలను పరిష్కరించాలన్నారు. మండలంలోని ఆయా శాఖల అధికారులకు సంబంధించిన సమస్యలను తెలియజేస్తూ వారంలోపు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో బియాండ్ ఎస్ఎల్ఏలోకి వెళ్లకుండ స్పందన అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలన్నారు. అనంతరం ఆయా మండలాల నుండి వచ్చిన భాదితులు తమ సమస్యలను అర్జీల రూపంలో అందచేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పరిపాలనాధికారి గోవింద్‌సింగ్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వేణు సూర్య, ఏడిఏ గిరీష్ కుమార్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ చేతన్ ప్రియ, మత్స్యశాఖ అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, ఆర్‌టిసి డిపో మేనేజర్ మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## పిచ్చికుక్క కాటుకు ముగ్గురు పిల్లలకు గాయాలు

**మంత్రాలయం, జూలై 31, ప్రభాతవార్త:** మండల పరిధిలోని సూగూరు గ్రామంలో ఆదివారం ఓ పిచ్చికుక్క స్వైర విహారం చేసింది. గ్రామంలోని వీధులగుండా తిరుగుతూ పిల్లలను కాటువేసింది. ఈ సంఘటనలో సుమారు ముగ్గురు పిల్లలకు తీవ్ర గాయాలయ్యాయి. వివరాల మేరకు గ్రామానికి చెందిన ప్రణీత్, ప్రమోద్, దివ్య అనే ముగ్గురు పిల్లలు తమ ఇంటివద్ద ఆడకొనుచుండగా అనుకోకుండా వచ్చిన పిచికుక్క ఒక్కసారిగా పిల్లలను కాటు వేసింది. ఈ సంఘటనతో పిల్లల తలిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. గ్రామంలో కుక్కల బెడద ఎక్కువయ్యిందని ప్రభుత్వ అధికారులు స్పందించి కుక్కల బారినుండి ప్రజలను కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## న్యాయవాదులకు రక్షణ కల్పించాలి

**ఆదోని లీగల్, జూలై 31, ప్రభాతవార్త :**

న్యాయవాదులకు రక్షణ కల్పించాలని ఆదోని బార్‌అసోసియేషన్ అధ్యక్షురాలు అనితాభాయ్, సభ్యులు అంజనప్ప, సునీత, సబిత, లావణ్య, సీనియర్ న్యాయవాదులు దేశాయి, వీరన్ననాయుడు, నెట్టికంటయ్య, రవి, తాయన్న, జె వెంకటేశ్వర్లు, లోకేష్ డిమాండ్ చేశారు. విజయవాడ న్యాయవాది రాయసం ఆదిశేష విఠల్ బాబును కిడ్నాప్ చేసి హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని ఆదోని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు విధులను బహిష్కరించి నిరసన తెలుపుతూ ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజురోజుకు న్యాయవాదులపై దాడులు అధికమయ్యాయన్నారు. న్యాయవాదిని హత్య చేయడం దుర్మార్గమైన చర్య అని నింధితులను కఠినంగా శిక్షించాలని ముమ్మందు ఇలాంటివి జరుగకుండ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకాన్ని పునరుద్ధరించాలి

**నంద్యాల టెక్కె, జూలై 31, ప్రభాతవార్త:** ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో రద్దు చేసిన మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రభుత్వం పునరుద్ధరించాలని పీడీఎస్‌యూ నాయకులు డిమాండ్ చేశారు. పీడీఎస్‌యూ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం పద్మావతినగర్ సర్కిల్‌లో ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు ఎస్ఎండీ.రఫీ మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని రద్దు చేశారని వెంటనే యధావిధిగా కొనసాగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఉచితంగా ఇవ్వాలని, ప్రభుత్వ, ఎయిడెడ్ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలన్నారు. కళాశాలల్లో ఖాళీగా ఉన్న అధ్యాపకుల పోస్టులను భర్తీ చేసి కళాశాలల్లో మౌలిక సదుపాయాలు కలి ్పంచాలని డిమాండ్ చేశారు. ఇంటర్‌బోర్డులో ఉన్న రూ.126కోట్లను నాడు-నేడు పనులకు దారి మళ్లించారని, కార్పొరేట్, ప్రైవేటు కళాశాలలు అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను నిలువునా దోచుకుంటున్నారని ఆరోపించారు. కార్పొరేట్, ప్రైవేటు కళాశాలలు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి అనధికారికంగా వసతిగృహాలు నిర్వహిస్తున్నా విద్యాశాఖా అధికారులు చోద్యం చూస్తున్నారని విమర్శించారు. ఈకార్యక్రమంలో పీడీఎస్‌యూ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు షేక్ సాజిద్, వినోద్, నాయకుఉలు కిరణ్, నవీన్, రవి, నాయక్, గిరి, హరి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఎన్ఎస్ఎస్ కాలువపై తూము ఏర్పాటుచేయాలి

**వెల్దుర్తి, జులై31, ప్రభాతవార్త**

మండల పరిధిలోని వెల్దుర్తి చెరుకులపాడు గ్రామాల మధ్యలో హెచ్ఎన్ఎస్ఎస్(హంద్రీనీవా) కాలువపై ఎత్తిపోతల పథకం ద్వార రైతుల మేలుకై ఒక టిఎంసి తూము ఏర్పాటుచేయాలని సిపిఐ మండల కార్యదర్శి టి.క్రిష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన సిపిఐ కార్యాలయంలో మాట్లాడుతూ చెక్‌డ్యాం తూము ఏర్పాటుతో వేల ఎకరాలు పంట పొలాలను సాగు చేసుకోవచ్చున్నారు. వేల ఎకరాల బీడుభూములు సస్యశ్యామలంగా మారుతాయన్నారు. దీంతో వెల్దుర్తి మండలంలోని చెరువులను నింపే అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, రైతుసంఘం నాయకులు బాలరాజు, మాధవక్రిష్ణ, డి.రాజు, ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

## బిల్లేకల్‌లో మార్కెట్ వేలం

**– పోటాపోటీగా కూరగాయల మార్కెట్ వేలం – రూ.58లక్షల50వేలు**

**ఆస్పరి, జూలై 31, ప్రభాతవార్త**

మండల పరిధిలోని బిల్లేకల్ గ్రామ పంచాయతీలో దినసరి కూరగాయల మార్కెట్ రూ.58,50,750లకు పలికింది. సోమవారం బిల్లేకల్ గ్రామంలోని స్థానిక పంచాయతీ కార్యాలయ ఆవరణలో పత్తికొండి డిఎల్‌పిఓ ప్రకాష్‌నాయుడు ఆధ్వర్యంలో వేలంపాటను నిర్వహించారు. సర్పంచ్ శ్రీనివాసులు అధ్యక్షతన వేలంపాట ప్రారంభించారు. ఈ వేలంపాటకు 8మంది పాటాదారులు పాల్గొన్నారు. పోటాపోటీగా సాగిన కూరగాయల మార్కెట్ వేలంపాటలో గిత్త నల్లన్న రూ.58,50,750లకు పాటపాడి దక్కించుకున్నారు. గత ఏడాది రూ.54లక్షల38వేలకు పాటపోగా ఈ ఏడాది రూ.58,50,750లకు పోగా పంచాయతీకి రూ.4,12,750లు ఆదాయం సమకూరినట్లు డిఎల్‌పిఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్‌డి సూర్య నరసింహారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు లక్ష్మన్న, సునీల్‌కుమార్, వైకాపా మండల కన్వినర్ పెద్దయ్య, నాయకులు హనుమంతరెడ్డి, నాగరాజు, శివమూర్తి, గోపినాథ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, మాజీ సొసైటీ డైరెక్టర్ కృష్ణయాదవ్, మహేష్, వీరేష్, గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## స్పందన అంటే అంత అలుసా

**చాగలమర్రి, జూలై31, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రతి సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమానికి అధికారుల నుంచి స్పందన కరువైంది. చాగలమర్రి పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన స్పందనలో కేవలం నలుగురు అధికారులు మాత్రమే హాజరయ్యారు. ఎంపిడివో కార్యాలయంలో నిర్వహించిన స్పందనకు ఎంపిడివో మహబూబ్ దౌలా, ఎంఈవో న్యాంతుల్లా మాత్రమే హాజరయ్యారు. మండల అధికారులకు స్పందన కార్యక్రమం అంటే ఎంత అలుసో దీనిని బట్టి అర్థమవుతుంది. సమస్యలు స్వీకరించి పరిష్కరించాల్సిన మండలస్థాయి అధికారులు స్పందనను హాస్యస్పందగా తీసుకోబట్టే ఇలా జరుగుతుందని పలువురు విమర్శిస్తున్నారు.

## సమయపాలన పాటించని బ్యాంకు మేనేజర్

**అవుకు, జూలై31, ప్రభాతవార్త:** అవుకు మండలం రామాపురం గ్రామంలోని యూనియన్ బ్యాంకు సోమవారం ఉదయం 11 గంటలైనా తెరుచుకోలేదు. బ్యాంకు వద్ద ప్రజలు పెద్దఎత్తున ఎదురుచూస్తు ఉండగా ఆలస్యంగా బ్యాంకును తెరవడమే కాకుండా ప్రజలు ఏంటి సార్ ఇంత ఆలస్యంగా బ్యాంకును తెరుస్తున్నారని అడిగితే వారికి నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తూ నా ఇష్టం అనడం పై ప్రజలు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ సేవలు అందించాల్సిన హోదాలో ఉండి ప్రజలతో ఇలా దురుసుగా మాట్లాడడం ఏంటని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు వారు కష్టపడి సంపాదించిన సొమ్మును బ్యాంకుల మీద నమ్మకంతో జమ చేసుకుంటారు. ప్రజల సొమ్మును జమ చేయడం తీసుకోవడం లాంటి లావాదేవీలను చేసుకోవడానికి బ్యాంకులను ఏర్పాటుచేసి అందులో సిబ్బంది ద్వారా ప్రజలకు లావాదేవీల సేవలు అందించేలా బ్యాంకులను ఏర్పాటు చేశారు. కాని అలాంటి ప్రజలతో కొంత మంది బ్యాంకు మేనేజర్లు నిర్లక్ష్యపు ధోరణితో వ్యవహరిస్తున్నారు. మేనేజర్ ప్రవర్తన పై ప్రజలు గతంలో కూడా అధికారులకు విన్నవించినట్లు ప్రజలు తెలియజేస్తున్నారు. సదరు విషయం పై యూనియన్ బ్యాంకు మేనేజర్‌ని పాత్రికేయులు వివరణ కోరగా పాత్రికేయులతో కూడా నా పై ఇప్పటికే పై అధికారుల వద్ద ఫిర్యాదులు చేశారని మహా అయితే నన్ను ట్రాన్స్‌ఫర్ చేస్తారంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు. ఈ విషయం పై ఉన్నతాధికారులు అతని పై చర్యలు తీసుకోవాలని పలువురు ప్రజలు మరియు ప్రజా సంఘాల నాయకులు ఫిర్యాదు చేశారు.

## బైర్లూటి ప్రాధామిక వైద్యాధికారి గోపాల్ ఆధ్వర్యంలో గూడెలు సందర్శన



**ఆత్మకూరు జూలై31, ప్రభాతవార్త:** వర్షాకాలంలో గ్రామీణ ప్రాంతాలలో సీజనల్ వ్యాదుల పట్ల గ్రామీణ ప్రాంత ప్రజలు అవగాహన కల్పించుకోవడంలో ముందుండాలని బైర్లూటి ప్రాదామిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి గోపాల్ తెలిపారు. సోమవారం మండల పరిదిలోని అమాలపురం చెంచు గూడెంలో గిరిజనులకు ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్బంగా వైద్యాదికారి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో వర్షాకాలంలో రోగాల భారీన పడకుండా దోమల నివారణక దోమతెరలు వాడాలని ఇంటి చుట్టు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. పనికిరాని కూడలిలో పడవేసిన కొబ్బర బోండలలో టయరులలో నీళ్ళు నిల్వకుండా చూసుకోవాలన్నారు. సీజనల్ వ్యాదుల పట్ల గ్రామీణ ప్రాంత ప్రజలు ఆరోగ్య జాగ్రత్తలు పాటించడంలో ముందుండాలన్నారు. కాచి వడగట్టిన నీరు, తాజాగా ఉండే ఆహార పదార్థాలు తీసుకోవాలన్నారు. గూడెంలో వర్షపునీరు నిల్వ ఉండే ప్రదేశాలను సందర్శించి పంచాయతీ కార్యదర్శి ద్వారా బ్లీచింగ్ పౌడర్ చల్లించి పారిశుద్ధ్య పనులు చేపట్టడం జరిగిందన్నారు. అత్యావసర పరిస్థితులో దగ్గరలో ఉండే ఆసుపత్రికి రావాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ ధనలక్ష్మి, సూపర్ వైజర్ రవణమ్మ, ఎంఎల్‌హెచ్‌పి రజిత, హెల్త్ అసిస్టెంట్, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## యాగంటీశ్వరునికి పల్లకిసేవ



**బనగానపల్లె, జూలై31, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని ప్రత్యేక శైవక్షేత్రం యాగంటిలో సోమవారం స్వామివార్లకు పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయ ఈవో బి.చంద్రశేఖర్‌రెడి ్డ ఆధ్వర్యంలో అర్చ కులు ఉదయం నుంచి స్వామివారికి వివిధ అభిషేకాలు మరియు అర్చ నలు నిర్వహించారు. శ్రీ ఉమా మహేశ్వర్లకు విశేష అలంకరణ చేశారు. వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ ్యలో యాగంటికి తరలివచ్చి స్వామివార్లను దర్శించు కున్నారు. సోమవారం సాయం కాలం ప్రదోష వేళలో శ్రీ ఉమామహేశ్వరస్వామి పల్లకిసేవ ఆలయ సిబ్బంది, భక్తబృందంతో కలిసి నయనానందకరంగా నిర్వహించారు. పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వరరెడ్డి దంపతులు

## వెంకాయపల్లె ఎల్లమ్మ అమ్మవారి ఆలయ పునర్నిర్మాణానికి శాంతి పూజలు



**కర్నూలు రూరల్, జూలై 31, ప్రభాతవార్త**

వెంకాయపల్లె ఎల్లమ్మ అమ్మవారి ఆలయ పునర్నిర్మాణానికి శాంతిపూజలు నిర్వహించినట్లు ఆలయ చైర్మన్ బేతం కృష్ణుడు, ఆలయ ఈఓ దినేష్‌కుమార్‌లు తెలిపారు. సోమవారం ఆలయ చైర్మన్ బేతం కృష్ణుడు, ఆలయ ఈఓ దినేష్ కుమార్, ఆలయ దాత రాజకుమార్ సేతుపతిలు వారి కుటుంబ సభ్యులతో ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు. వారి కుటుంబసభ్యులు వెంకటేష్, పద్మిని, దేవి, చంద్రన్‌లు ముందుగా అమ్మవారికి పంచామృతాభిషేకం, గణపతి హోమం, నవగ్రహ హోమం, మూర్తి త్రాయ హోమం, శాంతి పౌష్టిక హోమం ఆలయ చైర్మన్ బేతం కృష్ణుడితో పూజా కార్యక్రమాలు చేసి పూర్ణాహుతితో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దాత రాజకుమార్ సేతుపతి మాట్లాడుతూ మా అమ్మమ్మ వారి ఊరు నాగలాపురం గ్రామం అని ఎప్పటి నుండో నాగలాపురం సుంకులమ్మ పరమేశ్వరి అమ్మవారికి వారి విశ్వాసంతో అమ్మవారికి భక్తులమయ్యామన్నారు. అమ్మవారు ఎన్నో ఏళ్ల నుండి మాకు మా కుటుంబాన్ని మా కుటుంబ సభ్యులకు ప్రత్యేక దైవంగా మేము పూజిస్తున్నామని అమ్మవారి ఆశీర్వాదంతో మేము నేడు ఈ స్థాయిలో ఉన్నామన్నారు. చైర్మన్ బేతం కృష్ణుడు మాట్లాడుతూ గతంలో ఎన్నో ఏళ్ల నుండి ఆలయంలో మంచినీటి సౌకర్యం, మరుగుదొడ్ల సమస్యలతో భక్తులు ఇబ్బంది పడుతున్న సందర్భంగా ఆలయ చైర్మన్‌గా భాద్యతలు స్వీకరించిన నేను దాతల సహకారంతో మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేశానని అలాగే అమ్మవారి ఆలయ అభివృద్ధికి అన్ని సమస్యలను అధిగమించి ఆలయ దాత రాజకుమార్ సేతుపతి, ఈఓ దినేష్ కుమార్‌ల సహకారంతో అమ్మవారి ఆలయ పునర్నిర్మాణానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈఓ దినేష్ కుమార్ మాట్లాడుతూ 1000సం॥ల వరకు ఆలయ నిర్మాణం చెక్కుచెదరకుండ ఉండటానికి నాణ్యమైన బండరాళ్లతో, స్టోన్స్‌తో అత్యధికమైన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకుని అమ్మవారి ఆలయ పునర్నిర్మాణం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు ఎల్లరాజు, దేవాలయ సిబ్బంది సాయికుమార్, ఆలయ స్థపతి నందకుమార్, శ్రీనుప్రసాద్, డిఈ నాగరాజు, గార్గేయపురం గోవర్ధన్, మల్లెశివుడు, శిల్పి, మహేష్ తదితరులున్నారు.

## శాంతిని నెలకొనేలా కేంద్రం చర్యలు చేపట్టాలి

**నంద్యాల విద్య, జులై 31, ప్రభాతవార్త:** మణిపూర్ రాష్ట్రంలో క్రైస్తవులపై జరుగుతున్న దాడులను అరికట్టి శాంతిని నెలకొనేలా కేంద్రంలోని భాజపా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ నంద్యాల పట్టణ కార్యదర్శి దాసరి చింతలయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం నంద్యాల పట్టణంలో క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన శాంతిర్యాలీకి కాంగ్రెస్ నాయకులు మద్దతు ప్రకటిస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. ఈసందర్భంగా పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య మాట్లాడుతూ మణిపూర్‌లో రెండు తెగల మధ్య జరిగిన పోరులో కుకీ తెగకు చెందిన క్రైస్తవులపై దాడులకు పాల్పడడం, కుకీ తెగకు చెందిన మహిళలను వివస్త్రలుగా చేసి ఊరేగించి మానభంగం చేసి హత్యకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ హత్యలపై కేంద్రంలోని ప్రధాని మోదీ, హోంశాఖ మంత్రి అమిత్‌షా, ఆరాష్ట్ర ముఖ్యమంత్రిగాని అక్కడి ప్రజలకు రక్షణ కల్పించేవిధంగా భరోసా కల్పించడంలో విఫలమయ్యారని ఆరోపించారు. బాధితులను కాంగ్రెస్‌పార్టీ నాయకులు రాహుల్‌గాంధీ పరామర్శించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అక్కడి ప్రజలకు రక్షణ కల్పించి దోషులను శిక్షిస్తామని భరోసా ఇస్తూ రాహుల్‌గాంధీ ధైర్యం చెప్పారని చింతలయ్య పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో రవి, ప్రసాద్, రాము, శోభన, కెజియా, శాంతి, పాస్టర్లు పాల్గొన్నారు.

## మహా పాదయాత్రను విజయవంతం చేయండి

**ఆలూరు, జూలై 31, ప్రభాతవార్త**

ఆగస్టు 2వ తేదీ నుండి 7వ తేదీ వరకు జిల్లా సమగ్ర అభివృద్ధికై ఆదోని నుండి కర్నూలు వరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహా పాదయాత్రను విజయవంతం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి షాకీర్, మైనాలు పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని జ్యోతిబసు భవనంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లాలో అత్యంత వెనుకబడిన ప్రాంతం ఆలూరు నియోజకవర్గం అన్నారు. వేదావతి, నగరడోన రిజర్వాయర్ల నిర్మాణం పూర్తి చేస్తే రైతులకు తాగు, సాగునీరు అందుతాయన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టబోయే మహా పాదయాత్రకు వేలాది మంది తరలివచ్చి కార్యక్రమంలో పాల్గొనాలని వారు పేర్కొన్నారు. సిపిఎం తాలుక నాయకులు కెపి నారాయణస్వామి, ఈరన్నలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసమే స్పందన

**హాలహర్వి, జూలై 31, ప్రభాతవార్త :** ప్రజా సమస్యల పరిష్కారం కోసమే స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ మల్లికార్జున, ఎంపిడిఓ ఆంటోనిలు తెలిపారు. సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయా శాఖల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా స్పందనలో వచ్చిన అర్జీలను వెంటనే విచారణ జరిపి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. స్పందనలో భూ సమస్యల పరిష్కారం కోసం 15, ఇంటిస్థలాల కోసం 5, కొత్త రేషన్ కార్డుల మంజూరు కొరకు 22, అర్జీలు ఇంటి బిల్లు మంజూరు కోసం 6అర్జీలు వచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి మల్లికార్జున, పిఆర్‌ఏఈ వెంకటేశ్వర్లు, ఏఓ శివశంకర్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ చంద్రవతి, ఆయా గ్రామాల విఆర్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించాలి

**హొళగుంద, జూలై 31, ప్రభాతవార్త** మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి చిప్పగిరి లక్ష్మీనారాయణ అన్నారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయం ముందు ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మణిపూర్‌లో క్రిస్టియన్ చర్చిలు, క్రిస్టియన్ మిషినరీ ఆస్తుల ధ్వంసం, అమాయక మహిళలపై అత్యాచారాలు చేయడం అత్యంత భాదాకరమని ఇది భారతదేశానికి అవమానకరమన్నారు. మణిపూర్ రాష్ట్రంలో ఆదివాసి మహిళలపై అత్యాచారం చేసిన మానవమృగాలను ఉరితీయాలని డిమాండ్ చేస్తూ హొళగుందలోని కాంగ్రెస్ పార్టీ అమానుల్లా, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు వెంకటేష్‌ల ఆధ్వర్యంలో శాంతియుతంగా ర్యాలీ నిర్వహించారు. కుల, మతాలు వేరైనా మనమంతా భారతీయులమని భిన్న మతాలు, భిన్న కులాలు, భిన్న ప్రాంతాలు ఉన్న భారతదేశంలో భిన్నత్వంలో ఏకత్వం అందరు ఒకే కుటుంబంలా ముందుకు సాగే పరిస్థితి ఉందని కానీ ఇలాంటి సంఘటనలు కుల, మతాల పేరుతో బిజెపి ప్రభుత్వ పాలన చేస్తుందని మండిపడ్డారు. అలాగే మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రకృతి సోయగానికి నెలవైన దేశ ఈశాన్య సరిహద్దు రాష్ట్రం అల్లర్లతో అట్టుడుకుతుంటే.. మూడుముప్పై చిక్కుముడులతో సంక్లిష్టమైన జాతుల వైర్యానికి కేంద్రబిందువుగా భగ్గుమంటుందన్నారు. హత్యలు, అత్యాచారాలు, మహిళలను నగ్నంగా ఊరేగింపులతో ఆధునిక భారతం సిగ్గుతో తలదించుకుంటుందన్నారు. వేటూరి మాటల్లో చెప్పాలంటే మానభంగ పర్వంలో మాతృ హృదయ నిర్వేదనాన్ని చూస్తూ భారతజాతి సిగ్గుతో చచ్చిపోతుందన్నారు. కాంగ్రెస్ చిప్పగిరి మండల అధ్యక్షుడు దేగులపాడు మంజునాథ్, సమన్వయ కమిటీ సభ్యులు కత్తి రామాంజనేయులు, గూళ్యం ఎల్లప్ప, వినోద్‌కుమార్, చిన్నహ్యాట మల్లికార్జున, శేఖర్, నవీన్, ఎల్లార్తి మహేష్, రామకృష్ణ, చిప్పగిరి మండల ఎస్‌సి సెల్ అధ్యక్షులు ఖాజీపురం రాంబాబు, గంగప్ప, గిరిధర్, హొళగుంద, సులువాయి, కోగిలతోట గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైతు భరోసా కేంద్రాలలో సమృద్ధిగా ఎరువులు

**వెలుగోడు, జూలై 31, ప్రభాతవార్త:** మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాలలో ఎరువులు సమృద్ధిగా ఉన్నాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయశాఖ అధికారి పవన్‌కుమార్ తెలిపారు. సోమవారం మండలంలోని బోయరేవుల రైతు భరోసా కేంద్రాన్ని తనిఖీ చేసి స్టాక్ ఉన్న యూరియాను పరిశీలించారు. మండలంలో 157 టన్నుల యూరియా, 85 టన్నుల డిఏపి ఎరువులు ఉన్నాయన్నారు. అనంతరం ఎరువుల దుకాణాలను ఏఓ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ సిబ్బంది అర్ఫాత్, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## స్పందన ఆర్జీదారులకు భోజన వసతి

**నంద్యాల మున్సిపల్, జూలై 31, ప్రభాతవార్త:** ప్రతి సోమవారం కలెక్టరు కార్యాలయం వద్ద ప్రభుత్వం నిర్వహించే స్పందన ఆర్జీదారులకు ఇండియన్ రెడ్‌క్రాస్ సంస్థ అధ్వర్యంలో భోజన వసతి కల్పిస్తున్నట్లు నంద్యాల జిల్లా అధ్యక్షుడు పర్ల దస్తగిరి తెలిపారు. సోమవారం సుమారు 200 మంది ఆర్జీదారులకు భోజనవసతి కల్పించారు. ఇందులో భాగంగా ఈరోజు జరిగిన అన్నదాన కార్యక్రమానికి జడ్పీ సిడిఓ సుబ్బారెడ్డి, స్పెషల్ డిప్యూటి కలెక్టరు వెంకటశివ, స్పందన తహశీల్దార్ నాగమణి అధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈవిషయాన్ని ప్రతిఒక్కరు గుర్తించుకొని అకలితో ఇబ్బందులు పడకుండా ఇక్కడికొచ్చే భోజనం చేసి వెళ్లాలని ఆర్జీదారులకు పర్ల దస్తగిరి సూచించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ డిఎఫ్ఓ రాజునాయక్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రోటోకాల్‌తోనే సభకు హాజరయ్యాను

**పెద్దకడబూరు, జూలై 31, ప్రభాతవార్త:** తనకు ప్రభుత్వం కల్పించిన ప్రోటోకాల్‌తోనే మండల సర్వసభ్య సమావేశానికి వ్యవసాయ సలహా మండలి ఛైర్మెన్ హోదాలో హాజరు కావడం జరిగిందని సభా సాంప్రదాయాల గురించి టిడిపి మహిళా నేత నరవ శశిరేఖ తమకు నీతులు చెప్పడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుందని పురుషోత్తంరెడ్డి ఎద్దేవా చేశారు. సోమవారం ఆయన వార్త ప్రతినిధితో మాట్లాడుతూ ఆదివారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో తనపై టిడిపి హనుమాపురం ఎంపిటిసి సభ్యులు చేసిన వ్యాఖ్యలను ఖండించారు. ప్రభుత్వ నిబంధలకు లోబడే మండల సమావేశం జరిగిందని తనకు ప్రభుత్వం పంపిన ప్రోటోకాల్ లెటర్‌ను మీడియాకు చూపి ంచారు. సభలో ఎవరెవరు పాల్గొనాలన్నది ప్రభుత్వ ఆదేశాలు బట్టి ఉంటుందని శశిరేఖ ఆదేశాలు చెల్లవని విమరి ్శంచారు. సభలో అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలు చేశాము తప్ప టిడిపి రాజ్యాంగం అమలు చేయలేదన్నారు. ప్రతి సమావేశంలో ఉద్దేశ పూర్వకంగానే టిడిపి సభ్యులు శశిరేఖ రాజకీయాలు మాట్లాడి సభను పక్కదారి పట్టిస్తుందని ఈ విషయమై ఎంపిపి శ్రీవిద్య పలుమార్లు ఆగ్రహం వ్యక్తం చేసినా పట్టించుకోవడం లేదన్నారు. ఇకనుంచైనా సభా నియమాలు తెలుసుకొని టిడిపి సభ్యులు మాట్లాడాలన్నారు.

